# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



గురువారం 19 జూన్ 2025


## మా పిల్లలకు మా పాఠశాలలోనే విద్యను అందించాలి



**చాపాడు. జూన్ 18. ప్రభాతవార్త :** మా పిల్లలకు మా పాఠశాలలోనే విద్యను అందించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎస్సీ కాలనీ పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మండలంలోని చియ్యపాడు ఎస్సీ కాలనీలో గత 50 సంవత్సరాల నుండి 1 నుండి 5 తరగతుల వరకు ఎందరో విద్యార్థులు విద్యను అభ్యసించారు. ఇటీవల బీసీ కాలనీలో ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్ గా మార్చి ఎస్సీ కాలనీ పాఠశాల యందు 3,4,5, తరగతులు చదివే విద్యార్థులను మోడల్ స్కూల్ లోకి విలీనం చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీ నుండి అక్కడకు వెళ్లాలంటే నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో పాటు, ఏమైనా ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత అని ప్రశ్నిస్తున్నారు. పాఠశాల పునః ప్రారంభం నుండి నేటి వరకు విద్యార్థులను పాఠశాలలకు పంపడం లేదు, విలీనాన్ని ఆపాలని జిల్లా ఉన్నతాధికారులకు, మండల స్థాయి అధికారులకు తమ గోడు వెలిబుచ్చుకున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా తమ పిల్లలను ఎస్సీ కాలనీలోనే పాఠశాలలోనే విద్యను కొనసాగించాలని ఖరా కండిగా తేల్చి చెప్పారు.

## వైయస్సార్ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నాగేంద్ర నాయక్ చౌహాన్..



**సుండుపల్లి, జూన్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామం మన్యం వారి పల్లికి చెందిన నాగేంద్ర నాయక్ చౌహాన్ ను వైయస్సార్ ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించడంపై ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ సందర్భంగా నాగేంద్ర నాయక్ మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా పైన నమ్మకం ఉంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. అంతేకాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలకంగా గిరిజనులను రాష్ట్ర వ్యాప్తంగా చైతన్యం చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2029 లో జరిగే ఎన్నికల్లో విజయ డంకా మోగించే విధంగా కృషి చేస్తానని నాగేంద్ర నాయక్ చౌహాన్ తెలిపారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజంపేట, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మరియు రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు యర్రపురెడ్డి అజయ్ కుమార్ రెడ్డి, సుండుపల్లె మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని నాగేంద్ర నాయక్ చౌహాన్ తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్య భాగ్యం









**కడప, జూన్ 18: ప్రభాతవార్త**

యోగా తోనే సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా.. బుధవారం పర్యాటక యోగా థీమ్‌తో.. గండికోట చారిత్రక పర్యాటక క్షేత్రంలో.. జిల్లా పర్యాటక, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో 5 వేల మంది పౌరులతో యోగా గురువులు యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. యోగా ప్రాముఖ్యత, విశిష్టతను విస్తృతం చేస్తూ.. మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం "యోగాంధ్ర క్యాంపెన్ 2025" ను అత్యంత ప్రధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో కూడా యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు దాదాపు 6 వేల మంది యోగా ట్రైనర్లతో దాదాపు 5.70 లక్షల మంది జిల్లా పౌరులకు యోగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా దాదాపు 9 లక్షల మంది రైతులు, ఉపాధి కూలీలు, వివిధ విభాగాలకు చెందిన పౌరులు, యువత, విద్యార్థులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. పర్యాటక యోగ థీమ్ లో భాగంగా ఈ రోజు అత్యంత చారిత్రాత్మక ప్రదేశం అయిన గండికోట పర్యాటక క్షేత్రంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని, ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లాకే గర్వకారణం అన్నారు. "హ్యాపీ ఆంధ్రప్రదేశ్ హెల్తీ ఆంధ్రప్రదేశ్" అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో యోగాంధ్ర పేరుతో నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య భాగ్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని మోటివేషనల్ ప్రోగ్రామ్ గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ స్వీయ బాధ్యతగా స్వీకరించి.. సామాజిక సరోగ్య పరిరక్షణకు పాటు పడాలన్నారు. ప్రతి ఇంటిలోనూ ప్రతి గ్రామంలోనూ ప్రతి మండలంలోనూ ప్రాధాన్యతతో ఈ చివరి మూడు రోజులు యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ యోగాంధ్ర మాసోత్సవాల్లో నేర్చుకున్న యోగా ఆసనాలను.. ప్రతి ఒక్కరూ కుటుంబ సంబులతో కలిసి నిత్యా జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జూన్ 21వ తేదీ వరకు జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగాసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో ఒక దిన చర్యగా అలవర్చుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. ఈ రోజు పర్యాటక యోగా కార్యక్రమాన్ని జిల్లాలోని సుప్రసిద్ధ పర్యటక కేంద్రమైన గండికోటలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గండికోట జిల్లాలోనే అత్యంత సుభిక్షమైన ప్రాంతం అని, ఇక్కడ ప్రవహించే పెన్నానది పుణ్యదాయకమైనదన్నారు. అందుకే.. ఈ జమ్మలమడుగు నియోజకవర్గ ప్రాంతం అన్ని రకాల వనరులతో రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రగతికి మైలురాయిగా విలసిల్లుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను సుభిక్షం చేసే దిశగా అడుగులేస్తోందన్నారు. బనకచర్ల గోదావరి ప్యాకేజీ ద్వారా మన రాయలసీమకు నీరు అందిస్తే ఇక్కడి రైతాంగానికి, పారిశ్రామిక రంగానికి అంతకంటే భాగ్యం ఇంకొక్కటి ఉండదన్నారు. అత్యంత చారిత్రక వైభవం ఉన్న గండికోట ప్రాంతం పెన్నా నది తీరంలో సుభిక్షమైన వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు, పారిశ్రామిక వాడలకు ప్రత్యేక ఆకర్షణగా వెలుగిందుతోందన్నారు. సోలార్, వ్యాపార, పారిశ్రామిక రంగాలతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతానికి భవిష్యత్తులో ప్రపంచస్థాయిలో విశిష్టమైన గుర్తింపు లభిస్తుందని ఆకాంక్షించారు. పర్యాటక మ్యాపులో ఇప్పటికే ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించిన గండికోట.. పర్యాటకంగా మరిన్ని అభివృద్ధి పనులతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచనుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. అలాగే పలువురు ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ తో పాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### ఈగల్ పోస్టర్ల విడుదల

డ్రగ్స్ నిర్మూలనపై ఈగల్ టీమ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన గోడపత్రాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, సంబందిత జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జమ్మలమడుగు డిఎస్పీ వెంకటేశ్వర్లు, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డా. వరుణ్ కుమార్ రెడ్డి, రాయలసీమ కాలేజ్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. భూమిరెడ్డి రామసుబ్బారెడ్డి, గండికోట గ్రామ సర్పంచ్ ఈశ్వర్, జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, పెద్ద ఎత్తున మహిళలు, యువత పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన....తండ్రి.. తనయులు

### రైల్వేకోడూరు అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన.. ముక్కా..





**ఓబులవారిపల్లి జూన్ 18 ప్రభాతవార్త**

రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ కడప కూడా చైర్మన్ రెడ్డి మరియు ఆయన తనయుడు టిడిపి యువ నాయకులు ముక్కాసాయి వికాస్ రెడ్డిలు బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని విజయవాడ ముఖ్యమంత్రి సాంబార్లో వారు మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే కోడూరు అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా ముఖ్యమంత్రి యువ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ వారి నాయకత్వం లో రాష్ట్రం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు ముందు ముందు ఉద్యాన పంటలకు మామిడికాయ జ్యూస్ ఫ్యాక్టరీలు వివిధ రైతు సంక్షేమానికి రైల్వే కోడూరులో విస్తారంగా సాగు చేస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు అందేలా సహకరించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలుస్తోంది ఏపీ ఎంబీసీ మైన్స్ మంగంపేట నందు టిడిపి కార్యకర్తలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు సమాచారం అన్నిటికీ సానుకూలంగా సమాధానం ఇచ్చినట్లు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు

## వివాహిత ఆత్మహత్యాయత్నం



**మదనపల్లెక్రైం, జూన్ 18 ప్రభాతవార్త :** అప్పు తీసుకుని డబ్బులు ఇవ్వకపోగా, దాడికి పాల్పడటంతో మనస్థాపం చెందిన వివాహత పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. బాధితురాలి కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లి పంచాయితీ పప్పిరెడ్డిగారిపల్లికి చెందిన రమేష్ భార్య ఎస్.రజిని (35) ఆదే ప్రాంతంకు చెందిన ఇద్దరికి రూ.7లక్షలు అప్పుగా ఇచ్చింది. తన డబ్బులు తిరిగి ఇవ్వమని కోరగా, అప్పు తీసుకున్న గీత, మమతలు తనపై దాడికి పాల్పడ్డారని ఆ అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డానని తెలిపింది. అమెకు మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పల భాద తాలలేక రైతు ఆత్మహత్య

**లక్కిరెడ్డిపల్లె జూన్18, ప్రభాత వార్త**

మండలంలోని భూడిదగుంటపల్లెకు చెందిన సుబ్బగారి రామాంజనేయులు 38 అనే రైతు అప్పులభాద తాలలేక బుదవారం పొలం వద్ద ఉన్న షెడ్డులోని రాడ్కు ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంభసభ్యులు తెలిపారు.మృతుడు రామాంజనేయులు ఎక్కువగా పంటలు సాగుచేసేవాడని వేరుశనగ,మామిడిలో నష్టాలు వచ్చాయని దీంతో అప్పులు ఎక్కువ అయ్యాయని దీంతో దిక్కుతోచని స్థితిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంభ సభ్యులు తెలిపారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి పోస్టుమారర్ కోసం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వాస్మాయిల్ సేవించి వ్యక్తి ఆత్మ హత్య

**లక్కిరెడ్డిపల్లె జూన్ 18 ప్రభాత వార్త**

మండలంలోని కస్తూరి రాజుగారిపల్లె పంచాయతీలోని చాకలగుట్టపల్లకు చెందిన రామాంజనేయులు (38) మంగళవారం వాస్మాయిల్ సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు చాగలగుట్టపల్లికు చెందిన రామాంజనేయులు భార్య పిల్లలతో కలిసి బెంగళూరులో జీవనం సాగిస్తూ ఉండేవారు. ఈ మధ్యకాలంలో స్వగ్రామమైన చాగలగుట్టపల్లె కు కుటుంబంతో కలిసి వచ్చారు. రామాంజనేయులు తన భార్య తనతో మాట్లాడడం లేదనే నెపంతో ఇంట్లో ఉన్న వాస్మాయిల్ సేవించి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు హుటాహుటిన రాయచోటి ప్రవేట్ హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మృతి చెందినట్లు ఆయన తెలిపారు పోస్టుమార్టం కొరకు లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వం ఏరియా ఆసుపత్రికితరలించి పోస్టుమార్టం నిర్వహించారని రామాంజనేయులు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని మృతుడు రామాంజనేయులకు భార్య కుమారుడు, కుమార్తె మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### తల్లికి వందనం పథకం

## దేశచరిత్రలో సరికొత్త అధ్యాయం

### ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే షాజహాన్ బాషా




**మదనపల్లె క్రైమ్, జూన్ 18 ప్రభాతవార్త.**

తల్లికి వందనం పథకం దేశచరిత్రలో సరికొత్త అధ్యాయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు,విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో కలిసి తల్లికి వందనం విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. ఏడాది కాలంలోనే పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ వంటి హామీలను అమలు చేసి ప్రజల చేత ప్రశంసలు అందుకుంటుందోన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటిలోని ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి అమలు చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమంది కి రు. 15 వేల చొప్పున తల్లికి వందనం అందించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే వైసిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితులను చక్కదిద్దుతున్నారని ప్రశంసించారు. ఇక మదనపల్లి నియోజకవర్గంలో ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యంగా మోలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, ఇదే స్ఫూర్తితో పనిచేసి మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయాలని వినతి



**బద్వేల్ అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త**

15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచుల ఖాతాలో జమ చేయాలని బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచాయతీరాజ్ ఛాంబర్ బిర్రు ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి లు కోరారు. ఈ మేరకు వారుఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి. బి. రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు తాడేపల్లి లోని ఆయనను కలిసి వినతిపత్ర న్ని అందించారు. అలాగే గత ఐదు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా దాదాపు 1100 కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్ లకు, జిల్లా పరిషత్ లకు పంపితే ఆ నిధులు నేటి వరకు సర్పంచుల ఖాతాలో జమ కాలేదని ఆయన దృష్టికి తెచ్చారు. అలాగే ఇటీవల గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా రోడ్లు మరియు డ్రెయిన్లు వేసినటువంటి వాటికి బిల్లులు చెల్లించలేదని ఆయనకు తెలపడంతో సమాధానం గా కమిషనర్ స్పందిస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులు తప్పకుండా త్వరలో సర్పంచ్ల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వేసినటువంటి రోడ్లు ,డ్రైన్లకు రెండు మూడు రోజులలో బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



**బద్వేల్ అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త**

బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర, అభయ ఆంజనేయస్వామి ఆలయ దశమవార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి కన్నుల పండగ నిర్వహించిన్నట్లు ఆలయ నిర్వహకులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ గుడిసిపాటి అంకయ్య మెంటా వెంకట నాగేంద్ర సిద్దయ్య వెంకటసుబ్బయ్య గంగిరెడ్డి, రమణయ్య శుభరాత్రి పలువురు తెలిపారు . ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనము, యాగశాల ప్రవేశం తదితర పూజా కార్యక్రమాలను వైభవ నిర్వహించడం జరిగింది, అలాగే స్వామివారి పుట్టమన్నను ప్రత్యేక బ్యాండ్ మేళా తాళాల మధ్య తీసుకువచ్చి స్వామివారికి సమర్పించడం జరిగింది, 19వ తేదీ గురువారం దేవతా హ్వానము, మహా కుంభ ఆరాధన, చతుర్దన అర్చన ,తీర్థ ప్రసాద వినియోగాలు అలాగే సాయంత్రం స్వామివారికి శేష వాహన సేవ నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే శుక్రవారం 20వ తేదీ ఉదయం లక్ష్మీనారాయణ హోమం, వేద స్వస్తి తీర్థ ప్రసాద వినియోగాలతో పాటు సాయంత్రం వాహన సేవ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు 21 ,22, 23 తేదీలలో కళ్యాణ ఉత్సవము, గరుడ వాహన సేవ,తిరుచ్చి వాహన సేవ, పుష్పయాగము , చక్ర స్నానము తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

**సుండుపల్లె, జూన్ 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ మండలంలోని రైతులందరికీ 40 శాతం సబ్సిడీతో ఈ ఖరీఫ్ సీజన్లో వేరుశనగ విత్తన కాయలను ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే పలు శాఖల అధికారులు వారి శాఖలలో ఉన్న ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు తెలిపారు. కొన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డమ్మ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## మామిడి రైతుకు 4 రూపాయల మద్దతు ధర.

**చిట్వేలి,జూన్ 18, ప్రభాతవార్త:**

గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వం కేజీకి నాలుగు రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్ తెలిపారు. బుధవారం రాజుకుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ ఒక కేజీ మామిడికి నాలుగు రూపాయల చొప్పున మద్దతు ధర లభిస్తుందన్నారు. పూర్తి పక్వానికి వచ్చిన మామిడికాయలను మాత్రమే కోసి యార్డుకు తరలించాలన్నారు. అందరి రైతుల కాయలు పూర్తయ్యే వరకు మామిడి కొనుగోలుకు ఉద్యాన శాఖ చర్యలు తీసుకుంటుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.రైతు సేవా కేంద్రం లో పనిచేయు చున్న గ్రామ వ్యవసాయ అధికారి ఉద్యాన శాఖ అధికారి ల వద్ద 1 బి,ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ సబ్మిట్ చేసి పర్మిట్ తీసుకోవాలని తెలియ చేశారు.రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు.అంతరపంటలు వేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు.. ఈ కార్యక్రమం లో విహెచ్ఎ శ్రీరామ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఈ నెల 20న జాబ్ మేళా

బద్వేలు, జూన్ 18, ప్రభాతవార్త

స్థానిక ఎస్. బి. వి.ఆర్ డిగ్రీ కళాశాల నందు జూన్ 20 వ తేదీన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకట సుబ్బారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సి. విజయ్ వినీల్ కుమార్,ప్లేస్మెంట్ ఆఫీసర్ సి. శ్రీనివాసరెడ్డి మరియు ఇ.ఎస్.సి కోఆర్డినేటర్ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా లో ఆదిత్య బిర్లా గార్మెంట్ , ఎ ఐ ల్ డిక్సన్ , ఎల్ ఐ సి, పుష్కల్ ఆగ్రో టెక్, జాన్ డీర్, శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీలతో పాటు 10 కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. పదవ తరగతి , ఇంటర్మీడియట్ ,డిగ్రీ ఆ పైన చదువుకున్న వారు తమ బయోడేటా తో పాటు సర్టిఫికెట్లను కూడా తీసుకుని జాబ్ మేళా కు హాజరు కావాలని ఆయన కోరారు. బద్వేలు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 7893574673, 9704940639 నంబర్లను ను సంప్రదించాలన్నారు.

## సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేంపల్లె: జూన్ 18 (ప్రభాత వార్త):



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేంపల్లె సీఐ టి. నరసింహులు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ ల వినియోగం పెరగడంతో వాట్సాప్, టెలిగ్రామ్ తదితర గ్రూపులకు తెలియని మొబైల్ ఫోన్ నంబర్లు మరియు గ్రూపుల నుండి పియమ్ కిసాన్ యోజన, ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ , ఎస్బిఐ ఈకేవైసి తదితర కోడ్ లను సైబర్ నేరగాళ్లు వాట్సప్ లకు పంపుతున్నారని అన్నారు. యూజర్లు తెలియకుండా ఫైల్స్ ను క్లిక్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, పాస్ వర్డ్ , కాంటాక్ట్స్ , గ్యాలరీ ఫైల్స్ వంటి వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతిలో పడతాయన్నారు. సైబర్ నేరగాళ్లు ఒకే ఒక్క క్లిక్ తో ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని ఖాళీ చేస్తారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా యూజర్లు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర ఏపీకె ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. యూజర్లు అధికారిక బ్యాంకింగ్ యాప్ లతో మాత్రమే లావాదేవీలు జరపాలన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, అపరచితుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు స్పందించకుండా ఉండటం, బ్యాంకింగ్ లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండ అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారినపడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలన్నారు. పివిఎల్.

## శ్రామికుల సంఖ్యను పెంచాలి

దువ్వూరు, జూన్ 18, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకంలో పనిచేసే శ్రామికుల సంఖ్యను పెంచాలని ఏపీఓ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఉపాధి హామీ పనులపై పంచాయతీల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికులకు గిట్టుబాటు కూలీ లభించే విధంగ చూడవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. శ్రామికుల సమీకరణ, సరాసరి వేతనం, పశువుల నీటి తొట్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు, పంట కాల్వల నిర్మాణం, మొక్కలు నాటే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఈసీ ఇందిరా ప్రియాంక పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంతో మంచి దిగుబడులు-ఏడీఏ




రాజుపాళెం, జూన్ 18, ప్రభాతవార్త:

రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం వలన మంచి దిగుబడులు సాధించవచ్చని మైదుకూరు ఏడీఏ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఆరకటవేముల గ్రామ పంచాయతీలోని అరకటవేముల, సోమాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏఓ శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా హాజరైన ఏడీఏ వ్యవసాయంలో మెలకువలు, సాంకేతిక పరిజ్ఞానంపైన రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడమైనది. ఏఓ మాట్లాడుతూ పంటలకు సూక్ష్మ పోషకాల ఆవశ్యకత, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకం వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎత్తపు వెంకటసుబ్బన్న, ఏఈఓ సునీల్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్ నాయుడు, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 23న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



రామాపురం జూన్ 18 ప్రభాతవార్త

ఈనెల 23న అన్నమయ్య జిల్లా అభివృద్ధికై సిపిఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది కానీ ఇంతవరకు జిల్లాలో ప్రవహించే నదీ జలాల ఆయకట్టు విషయంలో వరదల్లో కొట్టకపోయిన అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో ఎటువంటి పురోగతి లేదు. అదేవిధంగా వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా గాలివీడు లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాలకు 24 వేల ఎకరాలకు సాగునీరు ఈ 3 మండలాల్లోని అన్ని గ్రామాలకు తాగునీరు అందించాల్సి న ప్రాజెక్టు ఇప్పటివరకు ఏ ఒక్క గ్రామానికి కూడా పూర్తిస్థాయిలో తాగడానికి నీళ్ల రావడం లేదన్నారు ఇప్పటికైనా హంద్రీనీవా కాలువ పనులు వెంటనే పూర్తి చేసి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నీళ్ల వదిలి అనుబంధ చెరువులను నింపి అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 10 వేల కోట్లు నిధులు కేటాయింపు కోసం జరిగే పోరాటంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బుసపోగుల పవన్ బాబాజీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాంధ్ర విజయవంతానికి సహకరించండి.

తంబళ్లపల్లె జూన్ 18 ప్రభాతవార్త ః

మండలం లో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు తలపెట్టిన ప్రతిష్టాత్మకమైన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతనికి అధికార యంత్రాంగం సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసులు కోరారు. బుధవారం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓ త్యాగరాజు, మెడికల్ ఆఫీసర్ అనుపమ, ఏపీవో అంజనప్ప లు మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడానికి అధికారులతో పాటు ప్రజలను సైతం భాగస్వాములను చేసి యోగాంధ్ర ఆసనాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ, రెవెన్యూ, వైద్య, ఉపాధి అధికారులు పాల్గొన్నారు.



## భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నం.

సిద్దవటం జూన్ 18 ప్రభాతవార్త

సిద్దవటం మండలం దేగనావాండ్ల పల్లికి చెందిన, నిమ్మకాయల నాగేంద్ర రెడ్డి (35) భార్య పుష్ప వేణి అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్టు తిరుపతి ఈస్ట్ పోలీసులు తెలిపారు పోలీసుల కథనం మేరకు సిద్దవటం మండలం దేగనావాండ్ల పల్లె చెందిన నాగేంద్ర రెడ్డి భార్య పుష్ప వేణి ఈనెల 10వ తేదీనతిరుమల వెళ్తున్నామని కుమారుడు అమర్నాథ్ రెడ్డికి కుమార్తె లావణ్య లను తల్లిదండ్రులు ముని రెడ్డి పార్వతమ్మ వద్ద వదిలి వెళ్లారు తిరుపతి నందు ఒక లాడ్జి లో రూము తీసుకుని విషం సేవించి ఫోన్లో తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపినారు విషయం తెలుసుకున్న తండ్రి ముని రెడ్డి బంధువుగా కలిసి తిరుపతి హాస్పిటల్ కి వెళ్లగా కుమారుడు నాగేందర్ రెడ్డి 35 తెల్లవారుజామున మృతిచెందగా కోడలు అపస్మారక స్థితిలో ఉన్నదని తెలిపారు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తిరుపతి ఈస్ట్ పోలీసులు తెలిపారు

## సాంఘిక సంక్షేమ అధికారిని కలిసిన...

కె.వి పల్లి జూన్ 18 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికారిక అధికారిగా రాధిక ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో బుధవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నందు అన్నమయ్య ఎస్సీ ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండకింద మనోహర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి , సత్కరించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు ,బండకింద మనోహర్ లు మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించి , జిల్లాలో వసతి గృహాల లో జరుగుతున్న మరమ్మతుల పనులను వేగవంతం చేసి నాణ్యమైన విద్యతోపాటు, మౌలిక వసతులను విద్యార్థులకు అందించాలని అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే కాంపొజేషన్ త్వరగా మంజూరు అయ్యేందుకు తమరు కృషి చేయాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందరికీ వచ్చేందుకు కృషి చేయాలి డీడీ ని కోరడంతో అందుకు డిడి రాధిక జిల్లాలో నా పరిధిలో కి వచ్చేటువంటి సమస్యలను నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలిపినట్లు వీరు తెలిపారు.

## గాలివీడు నూతన ఎంపిడీఓగా చంద్రమౌళీశ్వర్



గాలివీడు, జూన్ 18(ప్రభాతవార్త):

గాలివీడు నూతన ఎంపీడీఓగా కె.చంద్రమౌళీశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన జవహర్‌బాబు బదిలీపై వీరబల్లికు వెళ్లగా ఆయన స్థానంలో వీరు బాధ్యతలు చేపట్టారు. ఈయన లక్కిరెడ్డిపల్లె మండలంలో ఏఓగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎఫ్ఏసీపై గాలివీడు ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## సం స్థాగత ఎన్నికల పరిశీలకుడిగా గజ్జల సీతప్ప

రామసముద్రం జూన్ 18 ప్రభాతవార్త



పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం పుంగనూరు రూరల్ కు తెలుగు దేశం పార్టీ పరిశీలకుడి (అబ్జర్వర్ )గా రామసముద్రం మండలం చెంబకూరు గ్రామ పంచాయతీ బలిజ పల్లె గ్రామానికి చెందిన టిడిపి నేత రాజంపేట పార్లమెంట్ కమిటీ కోశాధికారి గజ్జల సీతప్ప ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గజ్జల సీతప్ప మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి పుంగనూరు రూరల్ పరిశీలకుడి గా నియమించడం సంతోషదాయకం అన్నారు. పార్టీ ఆదేశానుసారం పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్, చల్లా బాబు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. బుధవారం రొంపిచర్ల గ్రామంలో చల్లబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగ మహామేళా జయప్రదం చేయండి




ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 18 ప్రభాతవార్త :

జూలై 7వ తేదీన ఒంగోలు మున్సిపల్ ఆడిటోరియం నందు జరిగే మాదిగ మహా మేళా,హెచ్సీసీఎం కాలేజీ దగ్గర నుంచి జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని బుధవారం స్థానిక కొర్రపాడు రోడ్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ముఖ్య కార్యకర్తలు మరియు నాయకులతో ఉసురుపాటి బ్రహ్మయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసురుపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగల ఆశ ఆకాంక్ష సుదీర్ఘ పోరాట లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ సాధించుకునేందుకు చేసిన మహోత్తర పోరాటంలో భాగస్వామ్యులైన సామాన్య కార్యకర్త నుండి అత్యున్నత స్థాయిలో వర్గీకరణ కొరకు శ్రమించిన ప్రతి ఒక్క మాదిగకు ఉద్యమకారులకు అభినందనలు తెలియజేస్తున్నారని, వర్గీకరణ అంశంలో తమ చిత్తశుద్ధిని చాటుకున్న ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలై సుదీర్ఘంగా 30 ఏళ్ల పాటు జరిగిన తర్వాత వర్గీకరణ సాధించామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో దక్కడం లేదని ప్రభుత్వాలు ఎవరికి కేటాయించిన నిధులను వారికే కేటాయించాలని పక్కదారి పట్టించడం సరికాదని తెలియజేశారు.. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దం నరసింహులు మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రంగనాయకులు, శ్రీను ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా రమేష్

లక్కిరెడ్డిపల్లి; జూన్ 18, ప్రభాతవార్త

ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈయన గతంలో చిన్నమండెం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా పని చేస్తూ బదిలీపై లక్కిరెడ్డిపల్లి కు ఇచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సత్ప్రవర్తనతో ఉండేలా చూస్తామని అలాగే పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్ లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులందరూ కష్టపడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివ శంకర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్ నాగయ్య రాజశేఖర్ రామ్మోహన్ జబ్రముద్వేగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## తాసిల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

లక్కిరెడ్డిపల్లి : జూన్ 18 ప్రభాత వార్త

మండల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్ క్రాంతి కుమార్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కూటమి నాయకులు కలిశారు. అనం తరం రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ , బీజేపీ మం డల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజులు తాసిల్దార్ ను దుశ్యాలతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని భూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి సారించి త్వరి తగిన పరిష్కరిం చాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భూ సమస్య లను పరిష్కరిస్తామని తాసిల్దార్ క్రాంతి కుమార్ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివారెడ్డి, ముక్యార్ అహ్మద్, రఘురామ రాజు, మహమ్మద్, సంజీవ రాజు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల పాలన చారిత్రాత్మకం.



తంబళ్లపల్లె జూన్ 18 ప్రభాతవార్త ః

దేశంలో బిజెపి సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన చారిత్రాత్మకమని భవిష్యత్తులో 2047 విజన్ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రతినిధి గోపాల్ రెడ్డి కొనియాడారు. బుధవారం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యకర్తల సమావేశం మోడీ పాలనలో నేడు దేశం అన్ని రంగాలలో నాలుగో స్థానం సాధించిందని రాబోయే రోజుల్లో దేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా వికసిద్భారతిలో భాగంగా జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిగింది. అనంతరం బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లక్ష్యానికి కట్టుబడి చేస్తామని నాయకులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమణ, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, హరినాథ్ రెడ్డి, రెడ్డి కోట రామస్వామి, కొటాల మల్లి, యుగంధర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో నాయకుల అభిప్రాయ సేకరణ.



తంబళ్లపల్లె జూన్ 18 ప్రభాతవార్త ః

మండలం లో గురువారం నుండి మండలంలోని పంచాయతీలలో టిడిపి నాయకులు, కార్యకర్తల క్షేత్రస్థాయి అభిప్రాయ సేకరణ జరుగుతుందని తంబళ్ళపల్లె మండల పరిశీలకుడు ఎం. రెడ్డప్ప విలేకరులకు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గోపి దిన్నె, కొటాల, జుంజురపెంట, పరసతోపు, తంబళ్లపల్లె పంచాయితీల టిడిపి నాయకుల తో విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం నాయకుల తోపాటు కార్యకర్తలు కృషి చేశారని ఈ పార్టీ అభిప్రాయ సేకరణ క్షేత్ర స్థాయిలో జరిగితే బాగుంటుందని సూచించారు. వారి కోరిక మేరకు పరిశీలకులు రెడ్డప్ప గురువారం నుండి క్షేత్రస్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ తో పాటు స్థానికంగా గల సమస్యల ను గుర్తించే వీలు ఉంటుందని ఈ క్షేత్రస్థాయి పర్యటనకు ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యుడు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమీక్షలో రాజు, రామకృష్ణారెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సత్కారం



ఏఎంసీ చైర్మన్ ను సత్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పీలేరు జూన్ 18 ప్రభాతవార్త ;

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తికి ఘన సత్కారం లభించింది. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో వారు చైర్మన్ ను శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దగ్గర రాజకీయంగా తనదైన ముద్ర వేసుకుని, ప్రజాదరణ పొందిన నాయకుడిగా గౌరవప్రదమైన పదవిలో కొనసాగడం హర్షణీయమన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తూ, అందరి పట్ల అభిమానం చూపుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, ఎవరు పిలిచినా పలికే స్వభావమున్న వ్యక్తి పురం రామమూర్తి అని, ఇలాంటి పదవి ఆయనకు దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. చైర్మన్ రైతులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, అందరికి అందుబాటులో ఉంటూ తగు న్యాయం చేస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగిరిమడుగు సుభాష్, వెంకటేష్, సుధాకర, ముల్లంగి చంద్రయ్య, దుబ్బా శ్రీకాంత్, అంజి, భాను ప్రకాష్, పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది



మైదుకూరు, జూన్ 18, ప్రభాతవార్త:

మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని వెంకటాపురం మరియు గొల్లపల్లి రైతు సేవా కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతు సేవా కేంద్రం సహాయకులు మరియ మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు అని తెలిపారు.జింక్ సల్ఫేట్, జిప్సం 50 సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వచ్చిన ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క ఆర్ ఎస్ కె లో పంట నమోదు తప్పనిసారిగా చేయించుకోమని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవల గురించి వివరించారు అలాగే.80 సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది.

## యోగాంధ్ర పై సమీక్షా సమావేశం



రామసముద్రం,జూన్ 18,ప్రభాతవార్త

మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్రాకు సంబంధించి టిఓటి లందరితో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడమైనదని ఎంపీడీవో భానుప్రసాద్ తెలియజేశారు. ఉదయం జరిగిన యోగా కార్యక్రమముకు సంబంధించి ప్రతి టిఓటి నుండి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో,డిప్యూటీ ఎంపీడీవో, టిఓటిల ఫోటోలను వెరిఫై చేసి,తగు సూచనలు ఇవ్వడమైందని, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిపే ప్రోగ్రాంకు సంబంధించి అందరికీ తగు సూచనలు ఇవ్వడమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో భానుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతుకు కాస్త ఊరట..



సుండుపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉన్న మామిడి ర్యాంపులు మరియు మామిడికాయల మండీలను ఉద్యానవన అధికారి వనితా బాయి సందర్శించి రైతులతో మాట్లాడడం జరిగినది. తోతపురి మామిడికాయలను కోసి మనకి దగ్గర్లో ఉన్న జ్యూస్ ఫ్యాక్టరీకి కానీ మరియు పక్క జిల్లాల జ్యూస్ ఫ్యాక్టరీకి కానీ లేదా ఇతర రాష్ట్రాలకు జ్యూస్ కోసం పంపిస్తే వారికి కేజీకి నాలుగు రూపాయలు ప్రభుత్వము సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క రైతు తోతాపరి కాయలు అయిపోయేంతవరకు వరకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుంది కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, కాయ పక్వానికి వచ్చినప్పుడు కోసి మీకు తెలిసిన జ్యూస్ ఫ్యాక్టరీకి వేస్తే మీకు నాలుగు రూపాయలు కేజీకి సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మండీల దగ్గర రైతు సేవ కేంద్రం సిబ్బందిని అక్కడ డ్యూటీలు వేయడం జరిగిందని, రైతులు తీసుకోవచిన కాయలు ఎన్ని టన్నులు అనేది పర్మిట్ రాయడం జరుగుతుందని తెలియజేశారు.

## వీడ్కోలు సమావేశం



పోరుమామిళ్ల రూరల్, జూన్ 18ప్రభాతవార్త:

ఇటీవల బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు డి. పోలి రెడ్డి, యన్. మనోహర్, కె. ప్రశాంతిల వీడ్కోలు సమావేశం సిద్దవరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుబ్బమ్మ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పోలిరెడ్డి విద్యార్థుల విద్యాభివృద్ధికి మాత్రమే కాకుండా పాఠశాల అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయ మని కొనియాడారు. మనోహర్ విద్యా విషయక విషయాలే కాకుండా ఇతర కార్యక్రమాలలో చేదోడు వాదోడుగా ఉండేవారని తెలియజేశారు. కె. ప్రశాంతి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చేసిన కృషి అభినందనీయమన్నారు. చివరి గా బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు పోలిరెడ్డి, మనోహర్, ప్రశాంతిలను శాలువా, పూలమాల, బహుమతి తో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ టి. విజయ భాస్కరుడు,సిద్దవరం హైస్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కె. సుబ్బారెడ్డి, పి. వెంగల్ రెడ్డి, కె. గంగయ్య,పి.హరినాథరెడ్డి, సుమలత, చంద్రకుమార్, ఓబులమ్మ, రామకృష్ణ, పుల్లయ్య, రాజగోపాల్, వారణాసి రవీంద్ర బాబు, పూర్వ విద్యార్థులు, విద్యార్థి నీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



తంబళ్లపల్లి జూన్ 18 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి పంచాయతీలో తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు మీసాల భాస్కర్ నాయుడు, గ్రామ నాయకుడు మల్లికార్జున్ నాయుడు, మస్తాన్ రెడ్డి, శ్రీనివాస నాయుడు, కేశవరెడ్డి, మోలాలి ఆధ్వర్యంలో ఏఈఓ జయరాం, కార్యదర్శి శ్రీకాంత్ లు రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు శాంతమ్మ, రవణమ్మ, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మదనపల్లెక్రైం, జూన్ 18 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మదనపల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె మండలం సిటిఎం గంగాపురంకు చెందిన రెడ్డెప్ప, మల్లీశ్వరి దంపతుల కుమారుడు మహేష్ (24) బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతను రెండు రోజుల క్రితం స్వగ్రామం వచ్చాడు. ఇతను ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వస్తుండగా, మదనపల్లె పట్టణం ప్రశాంత్‌నగర్‌లో నివాసం వున్న స్నేహితురాలు శంకర కుమార్తె ప్రమీల (23) తట్టివారిపల్లి వద్ద కలిసింది. అనంతరం స్నేహితురాలిని తన ఇంటి వద్ద దిగబెట్టడానికి వెళ్లుతుండగా చంద్రకాలనీ వద్ద రోడ్డు దాటుతున్న ఆదిరెడ్డి (48)ని ఢీకొని వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే మృతి చెందగా, ప్రమీల తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లింది. ఆదిరెడ్డికి కూడా గాయాలైయ్యాయి. గాయపడిన వీరిద్దరికి మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు చేయించి, పరిస్థితి విషమంగా వుండటంతో బెంగళూరు, తిరుపతి ఆసుపత్రులకు తీసుకెళ్లి చికిత్సలు చేయిస్తున్నారు. మహేష్ మృతదేహంకు శవపరీక్షలు చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ మండల నాయకుల మాటలు హాస్యాస్పదం

పెండ్లిమర్రి, జూన్ 18, ప్రభాతవార్త:

నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉందని ఎందుకంటే గుర్రం గుగ్గిల్లు గాడిదకు కడుపునొప్పిగా ఉన్నట్లు చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి ఆయన చేస్తున్న తల్లికి వందనం పథకం ప్రజల్లో మంచి స్పందన వచ్చి రాష్ట్రం మొత్తం సంతోషాలతో పాలాభిషేకాలు చేస్తుంటే వైసీపీ నాయకులకు మాత్రం మోసమని చెప్పడం విడ్డూరంగా ఉందని మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి అన్నారు. త్వరలో సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేస్తున్నారని ప్రజల సంతోషాన్ని చూస్తుంటే ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. అలాంటి అనుభవం ఉన్న నాయకుడిని ఈ ఏపీ ఎప్పటికీ మరిచిపోదన్నారు. చంద్ర ఓబుల్‌రెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



రామాపురం, జూన్ 18, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ తెలిపారు. అనంతరం దాత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ నాయక్, దాత కుటుంబ సభ్యులు కె.భాగ్య లక్ష్మి, జయమ్మ,వెంకట రెడ్డి, ప్రేమలయం మేనేజర్ సుబ్బయ్య, దేవనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని కేటాయించండి



రామాపురం, జూన్ 18 ప్రభాతవార్త

మండలంలోని నీలకంఠరావుపేట గ్రామంలో ఉర్దూ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు నియమించాలని పిఎస్టియు రాష్ట్ర మైనార్టీ క న్వీనర్ సయ్యద్ మాజురల్లక్ కోరినారు. ఆదర్శ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాల్సిన అవసరం కానీ ఆదర్శ పాఠశాలలో ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడం విశేషం. అందులోని ఒకరు తెలుగు ఉపాధ్యాయులు. ఈసారి జరిగిన బదిలీలలో ఐదు మంది ఉపాధ్యులుని కేటాయించడం జరిగింది. కానీ అందులో ఇద్దరే జాయిన్ అయినారు మిగతా ముగ్గురు రిలీవర్ లేకపోవడంతో రాలేకపోయినారు. అందుకు విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయులుని నియమించాలని కోరుతున్నారు. ఈ ఆదర్శ పాఠశాలలో 70 కన్నా ఎక్కువే మంది విద్యార్థులు ఉన్నారు ఈ ఆదర్శ పాఠశాల పిఎస్ హెచ్ఎం ఓబుల్ రెడ్డి గారు ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం దృష్టికి తేవడంతో జిల్లా అధికారులకు తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



తొండూరు జూన్ 18 ప్రభాతవార్త:

మండలం అగడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2024, 2025 సంవత్సరంలో పదవ తరగతి చదివి పాఠశాల ప్రథమ స్థానం సాధించిన దీ.గంగా శ్రీ విద్య కు 3000 రూపాయలు మరియు ద్వితీయ స్థానం పొందిన తీ.విష్ణుచరిత కు 2000 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరియు అలవలపాటి రఘురామిరెడ్డిలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ఆధ్వర్యంలో అందచేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో మేకల చంద్రశేఖర్ రెడ్డి, ఇమామ్ సాహెబ్ రిటైర్డ్ టీచర్, పాల్గొనడం జరిగింది. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యులు మరియు పాఠశాల సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

## ప్రతి రోజు యోగ కార్యక్రమం నిర్వహించాలి



చిన్నమండెం జూన్మం 18 ప్రభాతవార్త:

మండలంలో ప్రతి రోజు యోగ సాధన కార్యక్రమాన్ని నిర్వహించాలని సత్య నారాయణ పి.డి(డి. ఆర్.డి. ఏ) అన్నమయ్య జిల్లా మరియు మండల ప్రత్యేక అధికారి పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూయోగా చేయాలన్నారు. 21 వ తేదీన మెగా యోగా నిర్వహించాలన్నారు. ఆరోజు అందరు కలిసి యోగా చేయాలని సూచించారు. ట్రైనర్స్ కు టీ షర్టులు పంపిణీ చేస్తారన్నారు.రోజు సాయంత్రం 4.30 గంటలకి సమావేశం ఏర్పా చేయడమైనది ఈ కార్యక్రమంలో మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ సహాయాన్ని
## మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి



పీలేరు జూన్ 18 ప్రభాతవార్త :

ప్రభుత్వం అందించే సహాయక ప్రోత్సాహకాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి టి. సుకుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు తోతపురి మామిడి కాయలు కోసి తమకు దగ్గర్లోని జ్యూస్ ఫ్యాక్టరీ, ఎఫ్.పి.ఓ, రాంపు లేదా మండికి జ్యూస్ కోసం పంపే వారికి కేజీకి రూ.4 వంతున ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని చెల్లిస్తుందని అన్నారు. తోతాపురి మామిడి కాయల చివరి కోత వరకు కూడా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు తెలియజేశారు. కాబట్టి, రైతులు కాయ పక్వానికి రాకముందే కోయకుండా తగిన సమయంలో కోత కోసి మండలంలోని ఎఫ్.పి.ఓ, మండి, రాంపులకు తీసుకువచ్చే రైతులకు సాయం అందించడం కోసం రైతు సేవ కేంద్రం సిబ్బంది అక్కడే అందుబాటులో ఉంటారని చెప్పారు. అలాగే మామిడి రైతులు కాయలు తీసుకురావడానికి అవసరమైన పర్మిట్లను రాసి ఇవ్వడంతో పాటు నమోదు చేసుకోవడం కూడా జరుగుతుందని తెలియజేశారు. రైతులు ఎఫ్.పి.ఓ, పల్ప్ ఫ్యాక్టరీ లేదా రాంపుకు వెళ్ళే సమయంలో విధిగా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకు వెళ్లాలని సూచించారు.

## నేడు హార్సిలీహిల్స్‌లో యోగాంధ్ర కార్యక్రమం

మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :

ప్రముఖ వేసవి విడిది అయిన హార్సిలీహిల్స్ లో గురువారం ఉదయం 6గంటల నుండి వెయ్యిమందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లాకలెక్టర్ కార్యాలయం నుంచి ఓ ప్రకటనలో తెలిపారు. యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా ఉదయం 6.30గంటల నుంచి 7గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం 7గంటల నుంచి 8గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ యోగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

# గిట్టుబాటు ధర లేక రైతుల అగచాట్లు

పీలేరు జూన్ 18 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని మామిడి రైతులు బాధలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయని, మామిడి రైతుల కన్నీళ్లను కూటమి ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మండిపడ్డారు. రైతులు అష్ట, కష్టాలు పడుతున్నారని, సంవత్సరం కాలం పాటు కష్టించి, చమటోడ్చి, శ్రమించి, అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి, మామిడి పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేక, కొనుగోలు చేసేవారు లేక,అన్నదాత కన్నీరు పెడుతున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎయిట్ ప్లస్ ఫోర్ చెప్పిన ఆదేశాలు ఎక్కడ అమలు కాలేదని ఆయన అన్నారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో "జైన్"గుజ్జు పరిశ్రమ వద్దకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర రైతులు మామిడికాయలను ట్రాక్టర్లలో తీసుకెళ్లి నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా, ఫ్యాక్టరీ యాజమాన్యంలో కాని, ప్రభుత్వంలో కాని, కనీస స్పందన లేక పోవడం గమనార్హం అన్నారు . నిద్ర, తిండి లేక రోడ్లపై ఇబ్బందులు పడుతున్న రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నా, ఈ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టి నట్లు కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మామిడి పంటను పూర్తిగా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించపోతే ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నల్లారి శ్రీకర్‌రెడ్డి, నియోజవర్గం "సమాచార హక్కు చట్టం" అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున, మండల పార్టీ ఉపాధ్యక్షులు వేంపల్లి.బావాజీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు వేంపల్లి. ఖాదర్బాషా, ప్రధాన కార్యదర్శి శివాయోగి జగన్నాథ్ కుమార్, విద్యార్థి నాయకుడు మల తోటి నరేష్,సోషల్ మీడియా అధ్యక్షులు వి. భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి తిమ్మారెడ్డి తదితరులు

## రెవిన్యూ ఉద్యోగికి ఎన్జీవో నేత ఆర్థిక సాయం



రాజంపేట జూన్ 18 ప్రభాతవార్త

రాజంపేట తాలూకా నాన్ గెజిటెడ్ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ శెట్టెం వెంకట రమణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు రెవిన్యూ విధులకు ఆర్థికంగా చేయూతనిచ్చారు. రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న మణి, ఆయన భార్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతిలోని ఒక ప్రైవేట్ ఆధ్వర్యంలో చికిత్స పొందుతున్నారు. వారికి తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు ఎస్వీ రమణ వ్యక్తిగతంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని ద్వారా అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెవెన్యూ కుటుంబానికి ఉద్యోగులు ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా సిఐటియు వైస్ ప్రెసిడెంట్ సి. రవికుమార్, ఉద్యోగ నాయకులు టీ.కుమార స్వామి, ఎస్ .సదక్ బాషా, ఎ .మణికంఠ, రమణారావు, రాఘవులు,తదితరుల ఉద్యగులు పాల్గొన్నారు.

## పిల్లల విద్యాభివృద్ధికి దాతల సహకారం



విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేస్తున్న దృశ్యం

కె.వి పల్లి జూన్ 18 ప్రభాతవార్త :

మండలంలోని జి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల యందు చదువు తున్న పేద విద్యార్థులకు తమవంతు సహకారంగా ఎంపిటీసీ సూర్య నారాయణ రెడ్డి మరియు యల్లారెడ్డి దాత రూ. 7000/ విలువ కలిగి నటువంటి నోట్ బుక్స్, పెన్నులు పలకలను ఇవ్వడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత. సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారులు పి.రెడ్డి బాష మరియు సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలు బాగా చదువుకుని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారాని అలాంటి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధిలో భాగస్వాములైతే ప్రాథమిక విద్య అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమే గాక విద్యా ప్రమాణాలు మెరుగవుతాయి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలన్నింటికి సరైన వసతి సౌకర్యాలు, భౌతిక వసతులు, బోధనా సిబ్బంది ఉండేలా చూసే బాధ్యత ప్రభుత్వానిదైతే పిల్లలందర్నీ బడిలో చేర్చి చదవించే బాధ్యత మనందరిది. పిల్లలను సక్రమంగా బడికి పంపే బాధ్యత తల్లి తండ్రులదన్నారు. అనంతరం ఈ పాఠశాలలో ప్రధనోపాధ్యాయురాలుగా పనిచేసి బదిలీపై వెళ్లిన నాగమ్మని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయురాలు బేబీ ప్రసన్న లక్ష్మీ, గ్రామ సర్పంచ్ రెడ్డయ్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మహేశ్వరి, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా నవీన్‌కుమార్



మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :

మదనపల్లె వ్యవసాయ అధికారిగా నవీన్‌కుమార్‌రెడ్డి నియామకం అయ్యారు. గతంలో ఇక్కడ ఏఓగా పనిచేస్తున్న నాగేంద్రప్రసాద్ బదిలీ కావడంతో వాల్మీకిపురం మండలంలో పనిచేస్తున్న నవీన్‌కుమార్ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వేరుశెనగ, వరి, కంది, అనప, అలసంద, ఇతర వ్యవసాయ పంటల సాగుకు సంబంధించి రైతులు ఎలాంటి చర్యలు తీసుకోవాలి తెలియజేయడం జరిగిందన్నారు. భూములు దుక్కులు ఎలా చేసుకోవాలి పంటదిగుబడి కోసం ఎలాంటి మెలుకవలు పాటించాలో రైతులకు తెలిజేసేలా అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.

## 15వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

### జిల్లా అధ్యక్షులు సమ్మెకు మద్దతు

మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం ముందు ఇంజనీరింగ్ విభాగం కార్మికులు విధులు బహిష్కరించి చేస్తున్న సమ్మె 15రోజు బుధవారం కొనసాగింది. వీరి సమ్మెకు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి.రమణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా అన్యాయం చేస్తొందన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లు వెంటనే తీర్చకపోతే ఈనెల 22న మెరుపుసమ్మెలో మా యూనియన్ కూడా పాల్గొని సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ఇంజనీరింగ్ కార్మికులు జేఏసి అధ్యక్షులు ఎస్.కె.రెడ్డప్ప, జేఏసి నాయకులు ఎంఎస్ఎస్.కన్నయ్య, నాగరాజు, గోపాల్‌క్రిష్ణ, సజార్‌కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.




దీక్షలో పాల్గొన్న దృశ్యం

## నిత్యవసర సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి

### తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి



మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :

చౌకదుకాణం డీలర్లు నిత్యవసర సరుకులు రేషన్‌కార్డుదారులకు సకాలంలో పంపిణీ చేయాలని తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో చౌకదుకాణం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నిత్యవసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. ఈకెవైసి ఈనెల 30లోపు పూర్తి చేయాలన్నారు. 65సంవత్సరాల పూర్తయిన రేషన్‌కార్డుదారులకు 26వ తేది నుంచి 30వ తేదిలోపు ఇంటి వద్దకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. రేషన్ పంపిణీలో డీలర్లు నిర్లక్ష్యం వహిస్తే చౌకదుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి ఫిరోజ్‌ఖాన్, డీలర్లు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో ఘనంగా మాతమ్మతల్లి జాతర

నిమ్మనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నిమ్మనపల్లె సమీపంలో గల హైస్కూల్ హరిజన వాడలో మాతమ్మ జాతర బుధవారం అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుంచి ఇంటినుంచి మహిళలు డీలు బోనాలతో మాతమ్మతల్లికి పట్టి మొక్కులు తీర్చుకొన్నారు. అదే విధంగా గురువారం పగలు తిరుణాల ఘనంగా జరగనున్నది. ఈ జాతరకు గ్రామస్థులే కాక మండలం నుంచి పలువరు భక్తాదులు పాల్గొననున్నారు.

## రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది

### బిజెపి నంద్యాల పార్లమెంటు ఇన్‌చార్జ్ రమేష్‌నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :

11ఏళ్ళ బిజెపి పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని బిజెపి నంద్యాల పార్లమెంటు ఇన్‌చార్జ్ రమేష్‌నాయుడు అన్నారు. మదనపల్లె రూరల్ మండలం బయ్యారెడ్డి కాలనీలో బిజెపి కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాటాడుతూ పిఎం గరీబ్‌కళ్యాణ్ అన్నాయోజన పథకం కింద ఉచిత బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 24లక్షల ఇండ్లు మంజూరు చేశారని, ప్రధాన మంత్రి సురక్ష భీమాయోజన పథకం, పిఎం స్వానిధి యువజన పథకం, పిఎం కిసాన్ పథకం కింద రూ.6వేలు ఆర్థికసాయం, కిసాన్ క్రిడెట్ కార్డులు, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన వంటి పథకాల అమలుతో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రమణారెడ్డి, ఓసూరి కిరణ్‌కుమార్, పులి నరేంద్రకుమార్‌రెడ్డి, పిల్లస్వామినాయక్, భగవాన్, భువనేశ్వరిసత్య, శ్రీకాంత్ క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## మండల పశువైద్యురాలిగా సుజనశ్రీ



కురబలకోట, జూన్ 18 ప్రభాతవార్త :

కురబలకోట పశు వైద్యాశాల వైద్యురాలిగా సుజనశ్రీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన నవీన్ కుమార్ అంగళ్ళకు బదిలీపై వెళ్ళారు. తంబళ్ళపల్లెలో పనిచేస్తున్న సుజనశ్రీని కురబలకోట పశువైద్యురాలిగా బాధ్యతలు చేపట్టారు.

## అంగళ్ళు పశువైద్యులుగా నవీన్ బాధ్యతలు



కురబలకోట, జూన్ 18 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళు పశువైద్యశాల వైద్యులుగా నవీన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు వాల్మీకిపురం మండలం నగిరిమడుగుకు బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో నవీన్‌కుమార్ అంగళ్ళకు వచ్చారు. స్థానిక పశువైద్యశాల సిబ్బంది నవీన్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు.

## కుటుంబ కలహాలతోనే అహల్య మృతి : సీఐ

రామసముద్రం జూన్ 18 ప్రభాతవార్త



కుటుంబ కలహాలతోనే మంగళవారం అహల్య ఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ రామసముద్రం మండలం కాప్పల్లె గ్రామ పంచాయతీ కాప్పల్లె గ్రామానికి చెందిన సంతోష్‌తో అహల్య కు 8సంవత్సరాలు క్రితం వివాహం జరిగిందన్నారు. సంతోష్ రైతు తన పొలంలో టమోటా సాగు చేశారు. టమోటా పంటలో నష్టం రావడంతో తన భార్య అహల్యను మీ పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని కోరాడు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగి మనస్థాపంతో ఆత్మహత్య కు పాల్పడిందని సీఐ సత్యనారాయణ తెలిపారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసామన్నారు.మండల ప్రజలకు ఒక విన్నపం మహిళలు క్షనిక ఆవేశం వలన ఆత్మ హత్యలు చేసుకోకండి మీరు ఆవేశం వల్ల తీసుకున్న నిర్ణయాలు ఎక్కడకి వెళతాయి మీ పిల్లలు అనాథలు అవుతారని కుటుంబాలు వీధిన పడతారని అని అన్నారు. ఇంటిలో గొడవలు, అప్పులు సహజం దానికోసం ఆత్మ హత్య చేసుకోకండి.ఈ సమావేశం లో సీఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు మంది జూదరుల అరెస్ట్

పెద్దమండెం జూన్ 18 ప్రభాతవార్త

మండలంలోని వెలిగల్లు పంచాయతీలో మారుమూల గుట్టల్లో జూదమాడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో దాడి చేసి ఐదు మంది జూదరలను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు వారి వద్ద నుండి సుమారు 12 వేలు నగదు ఐదు ద్విచక్ర వాహనాలు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు మండలంలో కోడిపందాలు జూదం సారవిక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గతంలోని హెచ్చరించిన మళ్లీ జూదాలలో ఆడుతున్నట్లు తెలిపారు వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాన్ సబ్ కృష్ణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## మహాసభల గోడపత్రాల ఆవిష్కరణ



రాజంపేట జూన్ 18 ప్రభాతవార్త

ఈనెల 27, 30 కేరళ రాష్ట్రంలోని కోజికోడ్‌లో జరిగే అఖిల భారత ఎస్ఎఫ్ఐ మహాసభల వాల్పోస్టర్లను బుధవారం రాజంపేటలో ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తి, అమరవీరుల వారసత్వంతో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ.) అధ్యయనం పోరాటం నినాదంతో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో 1970లో ఏర్పడింది. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంగా అలుపెరుగని పోరాట ప్రయాణంలో 55 వసంతాలు పూర్తి చేసుకుంది. దేశంలోనే 50 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉంది. అందరికీ విద్యఉపాధి అందాలని కోరుతున్నది. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకై జూన్ 27 నుండి 30 వ తేదీ వరకూ ఉద్యమాల గడ్డ కేరళలో ఎస్.ఎఫ్.ఐ. అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు రాష్ట్రం నుండి 104 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్నా విద్య అందని ద్రాక్షాగా మారింది. ప్రస్తుతం సమాజంలో ఎన్ని అసమానతలు అంతరాలు ఉన్నాయో అన్నింటిని నేటి విద్యారంగం కళ్ళకు కట్టినట్టు చూపిస్తుంది. విద్యపై ప్రభుత్వాలు తమ భాధ్యతను మరిచి కార్పోరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ప్రభుత్వ విద్యపై సవతి తల్లి ప్రేమను కురిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరనా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదన మోహన్, రాజంపేట ఎస్ఎఫ్ఐ నాయకులుఅశోక్, నవీన్, రామ్ చరణ్ , మనోజ్, విష్ణు, బాలాజీ గురుతేజ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు శుభాకాంక్షలు



తహసిల్దార్ కు పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

పీలేరు జూన్ 18 ప్రభాతవార్త:

జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పీలేరు మండలం కు నూతనంగా బదిలీపై విచ్చేసినటువంటి తాసిల్దార్ శివ కుమార్ గారికి ఏబీఎన్ ఎస్ జేఏసీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం బహుకరించి స్వాగతం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులు గుర్రం నారాయణ చీకటి పల్లి రామానుజులు నక్క వెంకటరమణ మల్లేపల్లి రామచంద్రయ్య గుర్రం లోకనాథం జి సురేంద్ర జి నాగయ్య ఎండపల్లి వెంకటరమణ ఎం రమేష్ బేస్తపల్లి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మోయడానికి మేమున్నాం...

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 18 ప్రభాతవార్త:



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రామ్ శంకర(23)అనే యువకుడు నదింపల్లి ప్రాథమిక ఉర్దూ పాఠశాల ఆవరణంలో మరణించగా పోలీస్ సిబ్బంది సమాచారం అందించగమే ఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, సభ్యులు మృతదేహాన్ని స్థానిక మార్చురీకి తరలించగా అనంతరం అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుభాహన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునేంద్ర, సెక్రటరీ నరేంద్ర ,ఈశ్వర్ వర్ధన్ రెడ్డి,ములే జగన్ మోహన్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ కట్టడాలను తొలగించండి



ప్రొద్దుటూరు జూన్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రధానమైన రామేశ్వరం నుండి కొత్తపల్లి వరకు ఉన్న మురుగునీటి కాలువల కు ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి కాలువలోని పూడికను తీసి కాలువకు ఇరువైపులా గోడలు నిర్మించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ పిఎండి నజీర్ మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. 25 వ వార్డు లోని మట్టి మసీదు నుండి 27వ వార్డు సచివాలయం వరకు సుమారు 400 మీటర్లు ఇరువైపుల అక్రమ కట్టడాలు నిర్మించారని తక్షణమే ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే కాలువలోని పూడికతీతలను తీసి కాలువకు ఇరువైపులా గోడలు నిర్మించాలని తెలిపారు పట్టణంలో తేలికపాటి వర్షాలు వచ్చిన కాలువలోని నీరు నివాసం ఉండే ఇళ్లలోకి ప్రవేశించడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. అలా వచ్చిన మురికి నీరు ఎటు పోవడానికి దారి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురై డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు కావున తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం
## విజయవంతం చేద్దాం

ప్రొద్దుటూరు జూన్ 18 ప్రభాతవార్త




ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేద్దామని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్రా రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశం భవనంలో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది మరియు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యంగా ఈనెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మూడు ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ప్రధానంగా మూడు ప్రాంతాలలో అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ మైదానం టిటిడి కళ్యాణ మండపం మరియు నామ ఎరుకులయ్య ఆశ్రమం నందు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో మున్సిపల్ అధికారులు మెప్మా సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది కీలకపాత్ర పోషించి కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం శ్రీనివాసులు ఏసిపి నాగరాజు యోగ గురువులు వెంకటసుబ్బయ్య విశ్వనాథ్ రామసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

# రైతులందరూ డ్రోన్లను వినియోగించుకోవాలి




**రాయచోటి, జూన్ 18 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టరు ల ఆధ్వర్యములో వ్యవసాయ యాంత్రీకరణ పథకం నిధుల విడుదల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న, చిన్న కారు రైతులకి వ్యక్తిగతంగా 50 రాయితీ పై వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 2024,25 కు గాను 25,192 మంది రైతులకు 50 రాయితితో 60.53 కోట్ల రూపాయలు రాయితీ నిధులు విడుదల చేయడము జరిగింది. అన్నమయ్య జిల్లాలో 979 మంది చిన్న, సన్న కారు రైతులకి 1,44,59,82/ (కోటి నలభై నాలుగు లక్షల రూపాయలు) రాయితీ మంజూరు చేయడము జరిగింది. దీనికి సంబందించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధి దారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అందితున్న యాంత్రీకరణ పథకం మరియు కిసాన్ డ్రోన్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, 2025,26 యాంత్రీకరణ పథకం త్వరలోనే మొదలు అవుతుంది, అన్నీ రకాల యంత్ర పరికరాలను 50 రాయితితో అందజేస్తారని, రైతులు వారి రైతు సేవ కేంద్రం ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే, 80 రాయితీ పై కిసాన్ డ్రోన్ ను అందిస్తున్నారు, 5 మంది రైతులు గ్రూప్ గా ఏర్పడి ఈ కిసాన్ డ్రోన్ తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా వ్యవసాయఅధికారి మజీద్ అహ్మద్, రాయచోటి, లక్కిరెడ్డి పల్లి, పీలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించిన డీపీయం




**చిన్నమండెం జూన్ 18 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డీ.పీ.యం) బి. వెంకట మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యూనిట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఇలాంటి సమాచారం కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. తరువాత ఆయన ఏపిసియన్ఎఫ్ క్యాడర్లు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, మరియు ఐసిఆర్పిలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం ప్రగతి పైన రివ్యూ చేశారు. ముఖ్యంగా ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) విధానాన్ని ప్రతి రైతు అమలు చేయాలని పిలుపునిచ్చారు. మామిడి తోటలలో 30 రకాల పంట విత్తనాలను కలిపి విత్తడం వలన నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, జీవవైవిధ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. పిఎండిఎస్ వేసుకోవడం వలన దున్నే ఖర్చులు తగ్గుతుంది, నేలలో తేమశాతం పట్టిఉంచుతుంది, నేలను కోతకు గురికాకుండా చేస్తుంది. పిఎండిఎస్ వలన మిత్ర పురుగులు పెరిగి శత్రు పురుగులను అరికడుతుంది, పశువులకు మేతగా కూడా ఉపయోగపడుతుంది. అలానే వేరుశనగ పంటలో అంతర పంటలుగా కందులు, అలసందలు, అనప, అముదం, జీవ వైవిధ్య పంటలుగా 20 రకాల విత్తనాలను విత్తాలని ఆయన సూచించారు. ఇవి వర్షభవ పరిస్థితిలో వేరుశనగ పంట నుండి దిగుబడి రాకపోయినా అంతర పంటల ద్వారా అదనపు ఆదాయాన్ని రైతులకు కలిగిస్తాయని, ప్రధాన పంటకు పురుగులు, తెగుళ్ల రాకుండా అరికడతాయి అని వివరించారు. అలానే గట్ల వెంబడి కంచే పంటలుగా జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలను వేసుకొని పంటలను పురుగుల నుండి రక్షించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంటీఎల్ చందు రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాసులు, పద్మావతి, ఇంటర్న్స్, యూనిట్ ఇంచార్జీలు మరియు ఐసీఆర్పీ పాల్గొన్నారు. తరువాత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులకు సలహాలు ఇచ్చారు. గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసి, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ప్రతి వ్యవసాయ కుటుంబం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలంటూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకట మోహన్ పిలుపునిచ్చారు.

## విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


మారగద్రవ్యాలపై కరపత్రాలను చూపిస్తున్న దృశ్యం

**లక్కిరెడ్డిపల్లి జూన్ 18, ప్రభాత వార్త**

విద్యార్థులు మారగద్రవ్యాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి కానిస్టేబుల్ ప్రతాప్ పేర్కొన్నారు .బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో మారక ద్రవ్యాలు మత్తు పానీయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం కరపత్రాలను పై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు కష్టపడి చదువుకుంటే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని మత్తు పారాయలు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు అలాగే ఆడపిల్లల భద్రత గురించి ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ నాగయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా
# ఇంటిపై సోలార్ రూట్ టాప్

**కలికిరి, జూన్ 18, ప్రభాతవార్త:**

ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రతి ఇంటిపై సోలార్ రూట్ టాప్ నిర్మించుకోవచ్చని అన్నమయ్య జిల్లా పీలేరు డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలికిరి మండలం కలికిరి పట్టణంలోని విద్యుత్తు శాఖ గెస్ట్ హౌస్ వద్ద ఏడీఈ శివయ్య, ఏఈ ముజీబర్ రెహమాన్ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్‌పై అవగాహన సదస్సు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటిపైన 1, 2, 3 కిలో వాట్, సోలార్ రూట్ టాప్‌లు పెట్టుకోవచ్చన్నారు. 3 కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే బ్యాంకులు 80 శాతం పైగా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. 20 శాతం యూనిట్ దారుదు ఖర్చు పెట్టుకుంటే సంబంధిత కంపెనీలు సోలార్ రూఫ్ టాప్ బిగించిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగానే 25 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.78వేలు యూనిట్ దారుడి ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. అంతే కాకుండా బీసీలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇదిలా ఉండగా ఉత్పత్తి అయిన యూనిట్‌లలో ఇంటికి సరిపోను మిగిలిన యూనిట్‌లను ఒక్కో యూనిట్ రూ.2.09కి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మహమ్మద్ రియాజుద్దీన్, గుట్టపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి, విద్యుత్తు శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా గొప్ప ఆయుధం

**కురబలకోట జూన్ 18 ప్రభాతవార్త**

అలవాట్లు మారితే జీవితమే మారిపోతుందని ఆరోగ్య సమస్యల నియంత్రణకు, జ్ఞాపకశక్తి ఏకాగ్రతకు యోగా మహత్తర ఆయుధంగా పనిచేస్తుందని మండలంలోని అంగళ్లలోని విశ్వం విద్యా సంస్థల చేర్మన్ ఎం. ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీబీఎస్సీ స్కూల్లో ప్రపంచ యోగాడేని పురస్కరించుకుని విద్యార్థులు, అధ్యాపకులచే యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ యోగా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్ జీవితం బాగుంటుందన్నారు. రోజు వారి చర్యలు, ఆలోచనా విదానం. మానసిక స్థితి అలవాట్ల ప్రభావానికి లోబడి ఉంటాయన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. వత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. జ్ఞాపక శక్తి. ఏకాగ్రతకు ఉపకరిస్తుందన్నారు. ఇది జీవితంలో భాగం కావాలన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**దువ్వూరు, జూన్ 18, ప్రభాతవార్త:**

ఈ నెల 21వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగా డే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి హిదాయతుల్లా అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో యోగాపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగా చేయడం వల్ల శరీరంలో మంచి కదలికలు ఉంటాయని అన్నారు. వివిధ రకాల ఆసనాలు వేయడం వల్ల రోగాలకు కూడ దూరంగా ఉండవచ్చునని తెలిపారు. మండలంలోని 15గ్రామ సచివాలయం పరిధిలో 21వ తేదిన జరిగే యోగాను విజయవంతం చేయాలన్నారు. ఈ సదస్సులో తహసీల్దార్ ఆర్.సంజీవరెడ్డి పాల్గొన్నారు.



## పోలవరం బనక చర్ల ప్రాజెక్టుపై
# తెలంగాణా రాద్ధాంతం అనవసరం

**వేంపల్లి: జూన్ 18 (ప్రభాత వార్త);**



పోలవరం బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టు పైన తెలంగాణ రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు ,తెలంగాణ ప్రభుత్వం రాద్ధాంతం చేయడం, రచ్చ చేయడం అనవసరం. గోదావరి నదిలో 75 విశ్వసనీయత ఆధారంగా 3000 టీఎంసీలు నికర జలాలు వుంటాయని బచావత్ ట్రిబ్యూనల్ నిర్ధారించింది. ఆ 3000 టీఎంసీలను వివిధ రాష్ట్రాలకు కేటాయించడం జరిగింది. 889 టీఎంసీలు మహారాష్ట్రకు, 20 టీఎంసీలు కర్ణాటక కు ,625 టీఎంసీలు చత్తీస్గఢ్ కు ,293 టీఎంసీలు ఒరిస్సా కు, 1173 టిఎంసిలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు నికర జలాలు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 1173 టీఎంసీలు నికర జలాలతో పాటు పునరుత్పత్తి జలాలు కలిపి 1480 టిఎంసిల నికర జలాలు కేటాయించడం జరిగింది. ఈ 1480 టిఎంసిల్లో ప్రాజెక్టు వారీగా తెలంగాణ రాష్ట్రానికి 710 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్కు 770 టీఎంసీలు నికర జలాలు కేటాయించడం జరిగింది. ప్రాజెక్టు లవారీగా తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి సింగూరు, నిజాంసాగర్, శ్రీరామ్ సాగర్, కడెం, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, సుందెల్ల, అన్నారం, కాళేశ్వరం, తుపాకుల గూడెం, సీతారామ, ఇచ్చంపల్లి. ఈ ప్రాజెక్టులన్నీ తెలంగాణ రాష్ట్రంలో నికర జలాలకు సంబంధించి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 770 టీఎంసీల్లో 385 టీఎంసీలు పోలవరానికి ,264 టీఎంసీలు గోదావరి డెల్టాకు కేటాయించింది. కాబట్టి ఇక నికర జలాలు లేవు. వుండేది మిగులు లేక వరద జలాలే. మిగులు జలాలు ఉండొచ్చు , ఉండకపోవచ్చు. మిగులు జిల్లాలు వాడుకునే స్వేచ్ఛ దిగువ రాష్ట్రానికి ఉంటుంది .గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ దిగువ రాష్ట్రం కాబట్టి దిగువ రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ వాడుకోవచ్చు. వాడుకోకపోతే దిగువన బంగాళాఖాతంలో సముద్రంలో కలిసిపోతాయి. సముద్రంలో బంగాళాఖాతంలో కలిసిపోయే మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్ వాడుకుంటే ఎగువ రాష్ట్రమైన తెలంగాణకు వచ్చిన ఇబ్బంది ఏమిటి ?ఇంకా పైనున్న రాష్ట్రాలకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? కాబట్టి పోలవరం బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టు మీద తెలంగాణ రాష్ట్ర రాజకీయ పార్టీలు ,తెలంగాణ ప్రభుత్వము రాద్ధాంతం చేయడం ,రచ్చ చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ఇక రెండవది పోలవరం బనకచర్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ కోణంలో ఆలోచిస్తే ఇది ఆంధ్రప్రదేశ్ కు ఒక గుదిబండ అవుతుంది. తెలంగాణకు ఏ విధంగా కాళేశ్వరం గుదిబండ అయిందో రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కు ఈ పోలవరం బనకచర్ల ఒక గుదిబండ అవుతుంది. ఇప్పటికే రాష్ట్రము అప్పుల కుప్పయింది. ఈ ప్రాజెక్టు రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయేటట్లు చేస్తుంది .ఈ ప్రాజెక్టు అంచనా విలువ ప్రస్తుతం 81900 కోట్ల రూపాయలు. ఇది ఏ రెండు లక్షలు, మూడు లక్షల కోట్ల రూపాయలకు పోయినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. కాబట్టి పోలవరం బనకచర్ల సాగునీటి ప్రాజెక్టు అసాధ్యమైన ప్రాజెక్ట్ .ఇది ఆచరణ సాధ్యం కానటువంటి ప్రాజెక్ట్ .ఇది కచ్చితంగా రాష్ట్రానికి గుదిబండ అవుతుంది. తెలంగాణకు కాళేశ్వరం ఏవిధంగా గుదిబండ అయిందో ఆ విధంగా మరొక కాళేశ్వరంగా తయారవుతుంది.

## మామిడి పండ్లుకు ప్రభుత్వం ఇవ్వనున్న సబ్సిడీ
### జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుభాషిణి


మామిడికాయలను పరిశీలిస్తున్న జిల్లా అధికారిణి

**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**

మామిడి పండ్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుభాషిణి తెలిపారు. బుధవారం నీరుగట్టువారిపల్లెలోని మామిడి మండీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటాపూరి మామిడికాయలను కోసి దగ్గరలో ఉన్న జ్యూస్‌ఫ్యాక్టరీకు గాని, ఇతర జిల్లాల జ్యూస్‌ఫ్యాక్టరీలకు పంపిస్తే వారికి కిలోకు రూ.4లు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఈ సబ్సిడీని ఆగస్టు వరకు కొనసాగిస్తుందన్నారు. మామిడి రైతులు ఎవరూ తొందరపడి పక్వానికి రాని కాయలను కోయరాదని కేవలం పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే పలు దపాలుగా కోయాలని సూచించారు. మొత్తం కాయలను ఒకేసారి కోయడం వలన జ్యూస్ ప్యాక్టరి వద్ద రద్దీ పెరిగి ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. రైతులు జ్యూస్‌ప్యాక్టరీల వద్ద కాయలను తీసుకెళ్ళినపుడు ఆధార్ కార్డు, ప్రస్తుత వన్‌బీ, ఆధార్‌లింగ్ బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్‌లను తీసుకెళ్ళాలన్నారు. జ్యూస్‌ప్యాక్టరీల వద్దకు వెళ్లినపుడు అక్కడ డ్యూటీలో ఉన్న అధికారులను రైతులు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి



**పొద్దుటూరు అర్బన్, జూన్ 18 ప్రభాతవార్త :**

స్థానిక మోడం పల్లె బైపాస్ రోడ్డులోని ఆదర్శ కాలనీ నరసింహ స్వామి దేవాలయం వద్ద మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ, మురికి నీరు ఎటు పోక కాలువలు బ్లాక్‌అయి అక్కడ ప్రజలు మురుగునీరు వాసనతో పాములు, తేళ్ల అధికమవడంతో నానా అవస్థలు పడుతున్నారని నరసింహ స్వామి ఆలయ నిర్వాహకుడు నర్సింహులు, అక్కడి ప్రజలు అధికారులను మొరపెట్టుకున్నారు. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇక్కడ దోమలు, ఈగలు దుర్వాసనతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని మురుగునీరు పోయే విధంగా కాలువలు తయారుచేసి ప్రజలను అనారోగ్యాల పాలు కాకుండా కాపాడాలని వారు కోరారు.

## మామిడికాయల మండీలను సందర్శించిన ఉద్యాన శాఖ అధికారిణి


మామిడికాయల మండీని పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారిణి సిందూరి

**లక్కిరెడ్డిపల్లి : జూన్ 18 ప్రభాతవార్త**

లక్కిరెడ్డిపల్లె డివిజన్ పరిధిలోని మామిడికాయల మండిలను బుధవారం ఉద్యాన శాఖ అధికారిణి సింధూరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు తోతాపురి (బెంగళూరు) రకం మామిడికాయలను కోసి చిత్తూరు జ్యూస్ ఫ్యాక్టరీ కానీ , కోడూరు జ్యూస్ ఫ్యాక్టరీ కానీ , పక్క జిల్లాల జ్యూస్ ఫ్యాక్టరీలకు కానీ ఇతర రాష్ట్రాలకు జ్యూస్ కోసం పంపిన వారికి ఫ్యాక్టరీల నుంచి కేజీకి 8 రూపాయలు మాత్రమే అందిస్తున్నారని , అయితే మన రాష్ట్ర ప్రభుత్వం కేజీకి 4 రూపాయలు అదనంగా ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. ప్రతి ఒక్క రైతు తమ తోటలలో తోతాపూరి కాయలు చిట్టచివరి కోత వరకు ప్రభుత్వం సబ్సిడీ అమలు చేయడం జరుగుతుందన్నారు. పంట కోత కోసే ముందు రైతులు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం నందు గల సిబ్బందిని కానీ స్థానిక ఉద్యాన శాఖ అధికారిణి గాని సంప్రదించి తగు పత్రాలను పొందాలన్నారు. మండీలకు తీసుకువచ్చిన మామిడికాయలు ఎన్ని టన్నులు అనేది రైతుల పేరుతో అనుమతి నమోదు చేసి రికార్డులలో కూడా సిబ్బంది నమోదు చేస్తారని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రిని పంపిణీ చేసిన ఎంఈఓ

**సంబేపల్లి జూన్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోనే ఆళ్లగడ్డ పాపన్న గారి పల్లెలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సంబేపల్లి రెండవ ఎంఈఓ శ్రీనివాసులు బుధవారం పిల్లలకు విద్యాసామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా రెండవ ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు తల్లికి వందనం ద్వారా ప్రతి తల్లికి 13000 వేల రూపాయలు వారి తల్లుల ఖాతాలోజమ చేయడం జరిగిందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తోపాటు విద్యాసామాగ్రిని కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకొని చక్కగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరమటి రెడ్డప్ప రెడ్డి, ఉపాధ్యాయులు నల్లమల్ల రామాంజులు ,నాగిరెడ్డి, అన్నయ్య, శ్రీకాంత్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రీజెన్సీ నలంద ఉద్యోగ మేళా

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

ఇంటర్మీడియట్ చదివిన(పాస్ అయినా, ఫెయిల్ అయినా) అభ్యర్థులకు ప్రాథమిక స్క్రీనింగ్. హైదరాబాద్ నందు గల వివిధ హాస్పటల్ లలో ఉద్యోగాల కొరకు ప్రాథమిక షార్టలిస్ట్ చేసేందుకు, అభర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. రీజెన్సీ నలంద ప్రాంగణములైన రాజంపేట, యానాం లలో, ప్రతి శని, ఆది వారాల్లో ఎంపిక జరుగుతుందని విద్యాసంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. రీజెన్సీ నలంద పూర్వ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే రీజెన్సీ నలంద విద్యాసంస్థల్లో అదునాతన సాంకేతిక అంశాలపై శిక్షణ ప్రైమరీ తరగతులనుండే ఇవ్వబడుతున్నాట్టు తెలిపింది . కృత్రిమ మేధ ( ఆర్టిఫిషల్ఇంటలిజెన్స్ ) 5వ తరగతి నుండి, అన్ని క్లాసులకూ త్వరలో ప్రారంభిస్తున్నట్టు తెలిపింది. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ మరియు హెడ్ మాస్టర్ని సంప్రదించగలరు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యదాయకం



**రామాపురం, జూన్ 18 ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులను తినడం ద్వారా 90 అనారోగ్య సమస్యలు తీరిపోతాయని నాణ్యమైన ఆరోగ్యకర పోషకాలు కలిగిన అక కూరలు మరియు కూరగాయలు ఉత్పత్తుల ఆహారాన్ని గర్భవతులు బాలింతలు తీసుకోవాలని డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ దివ్య శ్రీ తెలిపారు సోమవారం రామాపురం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయలు ఆకుకూరలు దుంప జాతీ, ఇతర పండ్ల రకాలతో విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యన్ఎఫ్ఏ పవన్, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ రవీంద్ర గౌడ్, రామాపురం మండలం మాస్టర్ ట్రైనరామాపురం మండలం మాస్టర్ ట్రైనర్ మధుకర్‌లు మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యాన్ని కేవలం ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా పండించిన ఉత్పత్తుల ద్వారా మాత్రమే లభిస్తుందని వీటిని మంచి ధరలకే మా సిబ్బంది ద్వారా విక్రయిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ విధంగా ఏర్పాటు చేస్తూ విష రహిత కూరగాయలు, ఆకుకూరలను, ఇతర ఆహార ఉత్పత్తులను అందించేలా ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి వెంకట మోహన్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ సదాశివరెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుధాకర్, హరి, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు ఇంకా ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించండి



**తొండూరు జూన్ 18 ప్రభాతవార్త :**

తొండూరు మరియు మల్లెల గ్రామాలలో పర్యటించిన జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు శీ.జు ప్రవీణ్ కుమార్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతుల పంటలు పరిశీలించిన అనంతరం చీనీ పంటల రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై సూచనలు ఇచ్చారు. చీనీ ప్రధానంగా భూమి కాలి లేకుండా నవధాన్య సాగు చేసుకోవాలి వీటి వలన బూతాపం తగ్గును భూమి ఆరోగ్యంగా ఉంటుంది ప్రధాన పంట కు చీడ పీడలు రాకుండా ఉంటుంది చీనీ లో ద్రవ జీవామృతం స్ప్రే చేసుకోవాలి వాటి వలన పురుగులు తెగుళ్ల రాకుండా మొక్క ఆరోగ్యంగా పెరుగును చెట్టు పాదాల్లో లైవ్ మల్చింగ్ చేసుకోవాలి వీటివల్ల కలుపు నివారణ జరుగును భూమి లో సూక్ష్మ జీవులకు ఆహారం అందించి ప్రధాన పంట ఆరోగ్యంగా పెరుగును పొలం లో జీవ వైవిధ్యం పెరిగి పురుగుల ఉదృతి తగ్గించుకోవచ్చని , భూమి సారవంతం అవుతుందని తెలియచేసారు. ఈ విధంగా గ్రామంలోని చుట్టుపక్కల రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో, NFA నరసింహారెడ్డి, యూనిట్ మాస్టర్ ట్రైనర్ నాగసుబ్బ రాయుడు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగ తప్పనిసరి



**బద్వేలు అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025లో భాగంగా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్‌రెడ్డి, బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్, మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి లు ఎస్‌బివిఆర్ కళాశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం జరుగుతుందన్నారు. యోగతో మానసిక, శారీరక ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. అలాగే ఒత్తిడిని తగ్గించడానికి మరియు మానసిక స్పష్టతను పెంచడానికి యోగ ఎంతగానో తోడ్పడుతున్నారు.

## లోక కళ్యాణార్థం పెంచలకోన పాదయాత్ర

**గోపవరం, జూన్ 18, ప్రభాతవార్త,**

వల్లేల వారి పల్లెలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి ప్రజల సంక్షేమం కోసం, పాడిపంటల అభ్యున్నతి కోసం, లోక కళ్యాణం కోసం నిర్వహించిన పాదయాత్ర దిగ్విజంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బద్వేల్ పట్టణంలోని పద్మావతి మెడికల్ స్టోర్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన పాదయాత్ర స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కృప వల్ల దిగ్విజయంగా ముగిసిందని వారి పేర్కొన్నారు. దాదాపు రెండు రోజులపాటు 80 కిలోమీటర్లు మేర సాగిన ఈ పాదయాత్రలో దారి పొడవునా పెంచల నరసింహస్వామి భక్తులు వచ్చి ప్రేమగా పలకరించి తాను చేస్తున్న పాదయాత్రకు పూర్తి సంఘీభావాన్ని తెలిపారని, అలాగే పెంచలకోన లో స్వామి దర్శనం ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణంలో స్వామిని దర్శించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.

### దిగ్విజయంగా ముగిసిన పెంచలకోన పాదయాత్ర.

మండలం గొల్లలవారిపల్లెలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి ప్రజల సంక్షేమం కోసం, పాడిపంటల అభ్యున్నతి కోసం, లోకకళ్యాణం కోసం నిర్వహించిన పాదయాత్ర దిగ్విజంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బద్వేల్ పట్టణంలోని పద్మావతి మెడికల్ స్టోర్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పెంచలకోనలో స్వామి దర్శనం ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణంలో స్వామిని దర్శించుకోవడం జరిగిందని వారి పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి మొదలుపెట్టిన పాదయాత్ర ఇది ప్రతి ఏడాది కొనసాగుతూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి మొదలుపెట్టిన పాదయాత్ర ఇది ప్రతి ఏడాది కొనసాగుతూ ఉంటుందని వారు పేర్కొన్నారు.



## ఎంపీడీఓ కార్యాలయంలో బదిలీలు

**దువ్వూరు, జూన్ 18, ప్రభాతవార్త:**

మండల పరిషత్ కార్యాలయంలోనూ అలాగే పంచాయతీ కారన్యదర్శులకు ఇటీవల బదిలీలు జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న రమణారెడ్డిని ప్రొద్దుటూరుకు బదిలీ చేయగా ఆయన స్థానంలో కృష్ణకుమారిని నియమించారు. అలాగే కానగూడూరులో కార్యదర్శిగా పనిచేస్తున్న సత్యనారాయణను మైలవరం మండలానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో బాలస్వామిని నియమించారు. అలాగే కృష్ణంపల్లెకు రమణారెడ్డిని, మాసనపల్లెకు భాగ్యలక్ష్మిని, నేలటూరుకు శ్రీనివాసులును నియమించారు.